గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి జి. అనుపమ చక్రవర్తి

క్రిమినల్ అప్పీల్ No. 6454/2023

**ఉత్తర్వు;**

1. ఈ క్రిమినల్ పిటిషన్ను కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ లోని సెక్షన్ 482 (క్లుప్తంగా 'CRPC') కింద పిటిషనర్లు/నిందితులు నెం. 1 మరియు 3, హైదరాబాద్ నాంపల్లిలోని మొదటవ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గారు C.C.No.1016/2017 తేదీ 17.04.2023న జారీ చేసిన డాకెట్ ఆదేశాన్ని రద్దు చేయాలని కోరుతూ పిటిషన్ను దాఖలు చేశారు.

2. ఫిర్యాదులో నుండి సేకరించిన సంక్షిప్త వాస్తవాలు ఏమిటంటే, పిటిషనర్లు, ఇతరులతో కలిసి TS సచవాలయము, NTR మార్గ్, హైదరాబాద్ ముందు ధర్నాను నిర్వహించి, ఈ క్రింది డిమాండ్లతో తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం ప్రారంభించారని ఆరోపిస్తూ పిటిషనర్/నిందితుడు నెం.1 మరియు 3 మరియు ఇతర నిందితులపై ప్రతివాది నెం. 2 ఫిర్యాదు చేశారుః

ఎ) అన్ని ప్రభుత్వ ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడం.

బి) కేజీ నుండి పీజీ విద్యా నియమ నిబంధనలను ప్రకటించడం.

సి) ప్రభుత్వ నియమలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా కళాశాలలు మరియు పాఠశాలలపై చర్యలు తీసుకోవడం మరియు ఫీజు నియంత్రణ చట్టం మరియు చట్టాలను అమలు చేయడం.

డి) తిరుపతిరావు కమిటీ నివేదికను వెల్లడించాలని.

ఇ) విద్యా హక్కు చట్టము సవరించి అమలు చేయడం మరియు

ఎఫ్) తెలుగు మాధ్యమంతో పాటు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వ విద్యా కళాశాలలను బలోపేతం చేయడం.

TS సచివాలయం యొక్క సందర్శకులు మరియు ఉద్యోగుల రాకపోకలు, ప్రవేశం మరియు నిష్క్రమణ యొక్క స్వేచ్ఛాయుత రాకపోకలను వారు అడ్డుకున్నారని, తద్వారా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించారని కూడా ఆరోపణలు ఉన్నాయి. దాని ఆధారంగా, ప్రతివాది నెం. 2 గారి పిర్యాదు మేరకు హైదరాబాద్ లోని సైఫాబాద్ PS, స్టేషన్ హౌస్ ఆఫీసర్ గారు FIR నం.260/2017లో కేసు నమోదు చేశారు.

3. పిటిషనర్లు తరపున న్యాయవాది మరియు ప్రతివాది నెం. 1/రాష్ట్రం తరపున శ్రీ ఎస్. గణేష్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారి వాదనలను వినిపించారు. రికార్డును పరిశీలించాను.

4. పిటిషనర్ల తరపు న్యాయవాది, పోలీసులు, దర్యాప్తు నిర్వహించిన తరువాత, ఛార్జ్ షీట్ను, హైదరాబాద్లోని నాంపల్లిలోని Iవ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గారి ముందు దాఖలు చేశారని C.C.No.1016/2017గా నమోదయ్యిందని పేర్కొన్నారు. పిటిషనర్లు ట్రయల్ కోర్టు నుండి సమన్లు అందుకున్నారని, నిందితుల హాజరు కోసం కేసును 17.04.2023 కు పోస్ చేసినట్లు పేర్కొన్నారు. కానీ వ్యక్తిగత అత్యవసర పరిస్థితుల కారణంగా, పిటిషనర్లు ఆ తేదీకి హాజరుకాలేదు. ఆ తరువాత, ట్రయల్ కోర్టు పిటిషనర్లకు వ్యతిరేకంగా NBWలను జారీ చేసింది. బెయిలబుల్ నేరంలో, ట్రయల్ కోర్టు ఇక్కడ పిటిషనర్లపై జారీ చేసిన బెయిలబుల్ వారెంట్లు మాత్రమే జారీ చేయాల్సినది కానీ ఇక్కడ పిటిషనర్లకు వ్యతిరేకంగా జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లు చట్టవిరుద్ధం అని కూడా వాదించారు. కాబట్టి, తేదీ 17.04.2023 నాటి డాకెట్ ఆదేశాన్ని రద్దు చేయాలని ప్రార్థించారు.

5. అతని వాదనలకు మద్దతుగా, పిటిషనర్ల తరపు న్యాయవాది ఈ క్రింది తీర్పులపై ఆధారపడ్డారు:

i) <u>దేవేంద్ర కుమార్ తివ్రి వర్సెస్ ది స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్</u>, దానిలో మధ్యప్రదేశ్ హైకోర్టు (జబల్పూర్ బెంచ్) ఈ క్రింది విధంగా తీర్పు ఇచ్చింది:

> "10. ఈ కేసులో, గౌరవనీయ ట్రయల్ కోర్టు ఛార్జ్ షీట్ దాఖలు చేసిన మొదటి తేదీనే నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. పైన పేర్కొన్న కేసు చట్టాలలో గౌరవనీయమైన అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది, ట్రయల్ కోర్టు మొదటి దశలోనే సమన్లు జారీ చేసి ఉండాలి. సమన్లు మరియు బెయిలబుల్ వారెంట్లపై నివేదిక పొందిన తరువాత, నిందితుడు ఉద్దేశపూర్వకంగా సమన్లను తప్పించుకుంటున్నాడని కోర్టు అభిప్రాయపడితే, కోర్టు బెయిలబుల్ వారెంట్ జారీ చేయవచ్చు మరియు బెయిలబుల్ వారెంట్ కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోతే, నిందితుడు ఉద్దేశ పూర్వకంగా కోర్టు కార్యకలాపాలను తప్పించుకుంటున్నాడని కోర్టు పూర్తిగా సంతృప్తి చెందితే, బెయిలబుల్ కాని వారెంట్ జారీ చేసే ప్రక్రియను అనుసరించాలి.

11. పైన పేర్కొన్న వాదన మరియు సుప్రీం కోర్టు నిబంధనలను పరిగణలోకి తీసుకొని, దరఖాస్తుదారుని హాజరు కావడానికి ముందస్తుగా అరెస్ట్ వారెంట్ జారీ చేయాలని ఆదేశిస్తూ తేదీ 11.01.2023 నాటి అభ్యంతరకరమైన ఉత్తర్వును రద్దు చేయబడింది. మొదటి దశలో ట్రయల్ కోర్టు ముందు హాజరు కావడానికి అరెస్ట్ వారెంట్‌కు బదులుగా సమన్లు జారీ చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించారు.

ii) **ఇందర్ మోహన్ గోస్వామి వర్సెస్ ఉత్తరాంచల్ రాష్ట్రం** , అందులో గౌరవనీయమైన సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం ఈ క్రింది విధంగా తీర్పు ఇచ్చింది:

"48. నాన్ బెయిలబుల్ వారెంట్ల జారీలో వ్యక్తిగత స్వేచ్ఛకు ఆటంకం కలిగించడం. అరెస్టు మరియు జైలు శిక్ష అంటే ఒక వ్యక్తి యొక్క అత్యంత విలువైన హక్కును హరించడం. కాబట్టి, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసే ముందు కోర్టులు చాలా జాగ్రత్తగా ఉండాలి.

49. ఒక వ్యక్తికి స్వేచ్ఛ ఎంత విలువైనదో, అలాగే సమాజములో శాంతిభద్రతలను కాపాడుకోవడం కూడా అంతే విలువైనది. నాగరిక సమాజ మనుగడకు రెండూ చాలా ముఖ్యమైనవి. కొన్నిసార్లు ప్రజల మరియు రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఒక వ్యక్తి స్వేచ్ఛను కొంత కాలం పాటు పరిమితం చేయడం చాలా అవసరం అవుతుంది, అప్పుడు మాత్రమే నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలి.

నాన్ బెయిలబుల్ వారెంట్లు ఎప్పుడు జారీ చేయాలి.

నాన్-బైలబుల్ వారంట్లు ఒక వ్యక్తిని కోర్టులో హాజరు చేయడానికి ఆ వ్యక్తి బైలబుల్ వారంట్ల సమన్లతో అనుకున్న ఫలితాన్ని ఇవ్వలేనప్పుడు జారీ చేయాలి. అది ఇలా జరిగే అవకాశం ఉంటుంది::

- ఆ వ్యక్తి స్వచ్ఛందంగా కోర్టులో హాజరుకావడానికి అవకాశాలు లేకపోతే;
- పోలీసు అధికారులు సమన్లు జారీ చేయడానికి వ్యక్తిని కనుగొనలేకపోతున్నారు; లేదా
- ఆ వ్యక్తి తక్షణంగా అదుపులోకి తీసుకోకపోతే ఆ వ్యక్తి ఎవరికైనా హాని కలిగించవచ్చని భావిస్తే.

50. సాధ్యమైనంతవరకు, కోర్టులో నిందితుడిని హాజరుపరచడానికి సమన్ సరిపోతుందని కోర్టు భావిస్తే, సమన్ లేదా బెయిలబుల్ వారెంట్లకు ప్రాధాన్యత ఇవ్వాలి. వారెంట్ల జారీ చేయడం వలన కలిగే అత్యంత తీవ్రమైన పరిణామాలు

కారణంగా, వాస్తవాలను సరిగ్గా పరిశీలించకుండా, పూర్తి అవగాహన లేకుండా బెయిలబుల్ లేదా నాన్ బెయిలబుల్ వారెంట్లు ఎప్పుడూ జారీ చేయకూడదు. క్రిమినల్ ఫిర్యాదు లేదా ఎఫ్ఐఆర్ తప్పుడు ఉద్దేశ్యంతో దాఖలు చేయబడిందా అని కూడా కోర్టు చాలా జాగ్రత్తగా పరిశీలించాలి.

51. ఫిర్యాదుపై కేసులలో, మొదటి దశలో, కోర్టు సమన్ జారీ చేసి దానికి ఫిర్యాదు ప్రతిని జోడించి పంపాలని ఆదేశించాలి. నిందితుడు సమన్లను తప్పించుకున్నట్లు కనిపిస్తే, రెండవ దశలో కోర్టు బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలి. మూడవ దశలో, నిందితుడు ఉద్దేశపూర్వకంగా కోర్టు విచారణను తప్పించుకుంటున్నాడని కోర్టు పూర్తిగా సంతృప్తి చెందినప్పుడు, నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ ప్రక్రియను ఆశ్రయించాలి. వ్యక్తిగత స్వేచ్ఛ చాలా ముఖ్యమైనది, అందువల్ల, మొదటి మరియు రెండవ దశలో కోర్టులు నాన్-బైలబుల్ వారంట్లు జారీ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని కోర్టులను హెచ్చరిస్తున్నాము.

52. విచక్షణాధికారం ఉన్నందున అధికారాన్ని అత్యంత వివేకపూర్వకంగా మరియు న్యాయంగా ఉపయోగించాలి. వారెంట్లు జారీ చేసే ముందు కోర్టు వ్యక్తిగత స్వేచ్ఛ మరియు సామాజిక ప్రయోజనం మధ్య సరైన సమతుల్యతను పొందాలి. వారెంట్ల జారీకి ఎటువంటి స్థిరమైన సూత్రం ఉండదు ఉండకూడదు, కానీ సాధారణంగా, ఒక నిందితుడిపై దారుణమైన నేరానికి పాల్పడినట్లు అభియోగాలు మోపబడి, అతను సాక్ష్యములను తారుమారు చేసే లేదా నాశనం చేసే అవకాశం ఉందని లేదా న్యాయవ్యవస్థను తప్పించుకునే అవకాశం ఉందని భావిస్తే తప్ప, నాన్-బెయిలబుల్ వారెంట్ల జారీని నివారించాలి.

53. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసేటప్పుడు వ్యక్తిగత స్వేచ్ఛ మరియు సమాజం మరియు రాష్ట్ర ప్రయోజనాల మధ్య సరైన సమతుల్యతను కాపాడటానికి కోర్టు ప్రయత్నించాలి.

54. ఈ కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితుల మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుంటే, హైకోర్టు యొక్క వివాదాస్పద తీర్పు మరియు ఉత్తర్వులను కొనసాగించలేము."

iii) సన్ అగ్రో కెమికల్ ఇండస్ట్రీస్ వర్సెస్ M.P.మహేంద్రన్, అందులో మద్రాస్ హైకోర్టు (మధురై బెంచ్) ఈ క్రింది విధంగా తీర్పు ఇచ్చింది:

“7. పైన ఉదహరించినట్లుగా, న్యాయమూర్తి కూడా తీర్పులో ఇలా పేర్కొన్నారు:
నేరం బెయిలబుల్ అయినప్పుడు ముందుగా బెయిలబుల్ వారెంట్ లేకుండా జారీ చేయబడిన నాన్ బెయిలబుల్ వారెంట్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ పథకానికి అనుగుణంగా లేదు, అందువల్ల అది చట్టానికి విరుద్ధం. అందువల్ల, సెక్షన్ 87, Cr.P.C కింద అధికారాన్ని వినియోగించే సమయంలో, బెయిలబుల్ నేరం కేసులో వారెంట్ జారీ చేస్తున్నప్పుడు, మేజిస్ట్రేట్ ఎల్లప్పుడూ మొదటి దశలో బెయిలబుల్ వారెంట్ (సెక్షన్ 71, Cr. PC కింద ఆమోదము సహా) జారీ చేయాలి. ఒకవేళ బెయిలబుల్ వారెంట్ను జారీ చేసిన తర్వాత కూడా ఆ వ్యక్తి కోర్టు ముందు హాజరుకాకపోతే, అప్పుడు మాత్రమే మేజిస్ట్రేట్ నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయవచ్చు. అందువల్ల, సెక్షన్ 138, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టము కింద అన్ని కేసులలో, న్యాయమూర్తి లిఖితపూర్వక కారణాలు రికార్డు చేయడం వలన నాన్-బైలబుల్ వారంట్ జారీ చేయడం సాధ్యమే అయినప్పటికీ లేదా చట్టపరమైన లోపం లేనప్పటికి, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టము సెక్షన్ 138 కింద నేరం యొక్క బెయిలబుల్ స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే, మేజిస్ట్రేట్ ఎల్లప్పుడూ మొదటి దశలో "బెయిలబుల్ వారెంట్" జారీ చేయాలి. పైన పేర్కొన్న కారణాల వల్ల ఈ కేసులో నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయడానికి ఎటువంటి కారణం లేదా పరిస్థితులు లేవని తెలుస్తోంది.
12. పైన పేర్కొన్న ఉల్లేఖనాలను పరిగణనలోకి తీసుకుంటే, నేరం ఎప్పుడు బెయిలబుల్ అవుతుందనే, ఏ పరిస్థితులలో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయవచ్చు అనే దానిపై అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన ఆదేశంలో స్పష్టంగా ఉంది. కానీ, ప్రస్తుత కేసులో, జ్యుడీషియల్ న్యాయమూర్తి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంలో పొరపాటు చేశారు, వారు బెయిలబుల్ వారెంట్ మాత్రమే జారీ చేసి చేయాల్సింది మరియు వారెంట్ అమలు చేసిన తర్వాత కూడా ఆ వ్యక్తి హాజరుకాకపోతే, అప్పుడు మాత్రమే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయవలసింది. ఈ పరిస్థితుల్లో, పిటిషనర్లపై జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్ చట్టవిరుద్ధమైనది మరియు దానిని రద్దు చేయాల్సిన అవసరం ఉంది.”

పైన పేర్కొన్న అన్ని ఉదాహరణలు ప్రస్తుత కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులకు స్పష్టంగా వర్తిస్తాయి.

6. 17.04.2023 తేదీనాటి డాకెట్ ఆర్డర్ను పరిశీలించిన తరువాత, పిటిషనర్/నిందితుడు నెం.1 & 3 మరియు నిందితుడు నెం. 4 కు సమన్లు జారీ చేసినట్లు పేర్కొంటూ పోలీసులు నివేదిక

దాఖలు చేసినట్లు స్పష్టమవుతుంది. పేర్కొన్న తేదీన ఎటువంటి ప్రాతినిధ్యం లేనందున, వారిని గైర్హాజరయ్యారు మరియు వారికి NBWలు జారీ చేయబడ్డాయి.

7. బెయిలబుల్ నేరంలో Cr.P.C కింద నిర్దేశించిన విధానం ప్రకారం, మొదటి దశలో కోర్టు వారు బెయిలబుల్ వారంట్లను జారీ చేయాలి, మరియు బెయిలబుల్ వారెంట్లు అందుకున్నప్పటికీ, కోర్టు ముందు ఉద్దేశపూర్వకంగా హాజరుకాని పక్షంలో, అప్పుడు, నిందితులకు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయవలసి ఉంటుంది.

8. డాకెట్ ఆర్డర్ ప్రొసీడింగ్స్ పరిశీలించినట్లయితే, ట్రయల్ కోర్టు అటువంటి చర్యలు తీసుకోలేదు. అందువల్ల, ఈ కోర్టు 17.04.2023 తేదీనాటి ఉత్తర్వును రద్దు చేయవచ్చని అభిప్రాయపడింది.

9. పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, హైదరాబాద్లోని నాంపల్లిలోని I అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గారి ద్వారా C.C.No.1016/2017 లోని 17.04.2023 తేదీన జారీ చేయబడిన డాకెట్ ఆర్డర్ ఆదేశాన్ని ఈ కోర్టు రద్దు చేసింది. ఇంకా, పిటిషనర్లు/ నిందితులు నెం.1 మరియు 3 లను తేదీ 01.08.2023న పై ట్రయల్ కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించబడినది.

10. 17.04.2023 తేదీనాటి డాకెట్ ఉత్తర్వును రద్దు చేసినందున, పిటిషనర్లు/ నిందితులు Nos.1 మరియు 3 ట్రయల్ కోర్టు ముందు హాజరు మెమోను (మెమో ఆఫ్ అప్పియరెన్స్) దాఖలు చేయాలి మరియు విచారణను ముగించడంలో సహకరించాలి.

11. తదనుగుణంగా, క్రిమినల్ పిటిషన్ కొట్టివేయబడింది.
పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏదైనా ఉంటే అవి ముగించబడ్డాయి.